# దేశం పార్టీలో.. టికెట్ల లొల్లి..!

(మొదటి పేజీ తరువాయి ) : ప్రాధాన్యత లేని వారికి టికెట్ ఇస్తే గెలిచే అవకాశమే లేదని నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.. ఇక ఆదోనికి సంబందించి మీనాక్షి నాయుడుకి ఒక ప్రత్యేక స్థానం ఉందని, ముఖ్యంగా గతంలో ఎంఎల్ఏగా కొనసాగి నియోజకవర్గంలో అందరికి సుపరిచితులుగా ఉన్నారని, అంతేకాక పార్టీ పుట్టినప్పటి నుండి టీడిపిలోనే కొనసాగుతున్నాడని మీనాక్షినాయుడికి పార్టీ టికెట్‌ను ఇవ్వాల్సిందేనని పార్టీ క్యాడర్ డిమాండ్ చేస్తోంది.. ఈ నియోజకవర్గం టికెట్‌ను కూటమి బిజెపికి ఇవ్వడంపై పార్టీ క్యాడర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.. ముఖ్యంగా ఆదోనిలో ఎక్కువ శాతం ముస్లీంల ఓట్లు ఉండడంతో వారు బిజేపిని ఒప్పుకోరని, దీంతో అభ్యర్థి గెలిచే అవకాశం లేదని కావున మీనాక్షినాయుడుకే టికెట్ ఇవ్వాలంటూ చంద్రబాబునాయుడి ఇంటికి తరలి వెళ్లారు.. మంత్రాలయం నియోజకవర్గంలో టీడిపి కోసం ఎంతో కృషి చేసి, ప్రతి విషయంలో పార్టీ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు చేపడుతూ టీడీపి బలోపేతానికి ఎనలేని కృషి చేసిన తిక్కారెడ్డికి కాకుండా మొన్నటి దాకా వైకాపాలో ఉంటూ ఇటీవలనే టీడీపిలోకి వచ్చిన వారికి టికెట్‌ను కెటాయించడంతో జీర్ణించుకోలేని తిక్కారెడ్డి వర్గీయులు పలుచోట్ల ఆందోళనలు, నిరసన ర్యాలీలు చేపట్టి పలు దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేసారు.. పార్టీ అధినేత నుండి ఎలాంటి సందేశాలు రాకపోవడంతో వారు కూడా హైదరాబాద్‌కు తరలివెళ్లేందుకు సిద్దమయ్యారు.. ఏది ఏమైనా ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో పార్టీలు తమ క్యాడర్‌లను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. కాకపోతే గెలుపు ఓటములు ఎన్నికల్లో సహజమే..కాగా అధినేత మాత్రం తాను సొంతంగా ఏర్పాటు చేసిన సర్వేల ఆధారంగానే టికెట్లను కెటాయించినట్లు సమాచారం..మరి టికెట్లు పొందని వారు ఎన్నికల్లో సహకరిస్తారో లేదో తెలియాల్సి ఉంది..

# కాంగ్రెస్ సమన్వయ కమిటీ చైర్మన్‌గా అనంత రత్నం



**కర్నూలు న్యూసిటీ, మార్చి 19, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్‌గా అనంత రత్నంను నియమించారు. జిల్లా కా ంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె బాబురావు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి అదేశాల మేరకు అనంత రత్నంను జిల్లా కాం గ్రెస్ సమన్వయ కమిటీ చైర్మన్‌గా నియమించి రత్నంకు నియామక పత్రం అందించి ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని డిసిసి అధ్యక్షులు కె బాబురావు తెలిపారు. ఈసందర్భంగా అనంత రత్నం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈపదవి ఇచ్చినందుకు జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి,అఖీల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈఎన్నికల్లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరిని నియోజకవర్గాల వారిగా సమన్వయపరిచి అదిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలిపే విధంగా అందరిని సమన్వయపరిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి నావంతు కృషిచేస్తానని అనంత రత్న పేర్కొన్నారు.

# మాటల యుద్ధం..!

(మొదటి పేజీ తరువాయి ) : మాట్లాడుతున్నారని మాకు ఏ స్థాయిలో బుగ్గనకు మాట్లాడే అర్హత లేదన్నారు. సీసంగుంతలకు వచ్చి ప్రజల ముందు చేతనైతే మాట్లాడాలంటూ హెచ్చరించారు. మాటెత్తితే ఖబడ్దార్ అంటున్నారని తండ్రి కొడుకుని ఖబడ్దార్ అంటే బయపడని ఈరోజుల్లో ఎవర్ని ఖబద్దార్ అంటూ భయపెడతారని బుగ్గన ప్రశ్నించారు. పట్టణంలోని మధు ఫంక్షన్‌హాల్‌లో వేలాదిమందితో జరిగిన యూత్‌మీట్‌లో బుగ్గన విమర్శలను సందించగా సీసంగుంతల గ్రామంలో ఎన్నికల ప్రచారసభలో కోట్ల సూర్య విమర్శలను సందించారు. రాత్రి పొద్దుపోయే వరకు ప్రచారాన్ని సీసంగుంతల, యు కొత్తపల్లి గ్రామాల్లో టిడిపి నిర్వహించింది. ఆయా కార్యక్రమాల్లో యూత్ మీట్‌లో వైకాపా నాయకులు ఆర్‌యి రాజవర్దన్, పోస్ ట ప్రసాద్, మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, న్యాయవాది నాగభూషణంరెడ్డి, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, దొరపల్లి చిరంజీవి, టిఇ దినేష్‌గౌడ్, మల్యాల శ్రీనివాసులు, ప్రశాంత్, చంద్ర, సుబాన్ తదితరులు ప్రసంగించగా కార్యక్రమంలో వెంకటాపురం ధనుంజయ, కాలేసా, నాగరాజు, పెద్దయ్య, కుమ్మరిరాజు తదితరులు పాల్గొన్నారు. సీసంగుంతల, కొత్తపల్లిలో జరిగిన కోట్ల సూర్య ఎన్నికల ప్రచార సభలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ లక్కసాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వరరావు, కోట్రికె ఫణిరాజ్, రామక్రిష్ణ, పార్టీ నాయకులు శ్రీనివాసులు, టిఇ కేశన్నగౌడ్, కొత్తపల్లి రంజిత్, సీసంగుంతల గోవిందు, మాజీ ఎంపిటిసి గౌరమ్మ, వెంకట్రాములు, శివశంకర్‌రెడ్డి, విజయ్, కాంత్, టిడిపి నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, మర్రి రమణ, శ్రీనివాసభట్, రవి, అజీస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరుగడానికి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి ) :

కార్డు ప్రకారమే తొలుతగా అనుమత ఇతీసుకుని ప్రచారాలు నిర్వహించుకోవాలని పార్టి అభ్యర్థులను పర్మిషన్ తీసుకున్న ప్రకారమే ఖర్చుచేయాలన్నారు.పార్టిల అభ్యర్థులు సభలు సమావేషాలు నిర్వహించాలనేకుంటే 48గంటల ముందే అనుమతి తీసుకోవాలని చెప్పారు. యంసిసి ఫ్లయింగ్ స్కిడ్ వీడియో వ్యూయింగ్ టీం తదితర టీములు నియోజక వర్గంలో పర్యవేక్షిస్తుంటాయని చెప్పారు.రాజకీయ పార్టిల అభ్యర్థులు అన్‌లైన్‌లో వివిద రకాల పర్మిషన్ కొరకు ఎలా దరఖిఎస్తు చేసుకోవాలనే విషయముపై పిపిటి ద్వారా రాజకీయ పార్టిల ప్రతినిదులకు తెలియి చేశారు.కొంద మంది నాయకులు మాట్లాడుతూ నియోజక వర్గంలో కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ ప్రారంభమైన ఇంగకా కొంత మంది నాయకుల పోటో అలాగనే ఉన్నాయని చెప్పారు.అటువంటివి ఏమైన ఉంటు మా దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే వాటిని మూసివేస్తామని చెప్పారు. ఏఈఅర్‌ఓలు వారికి సంబందించిన సిబ్బందితో సమన్వయముతో వ్యవహరించి ఎన్నికల విదుల్లో ఎలాంటి అటంకాలు లేకుండా విజయవంతము గా నిర్వహించుకోవాలని చెప్పారు.

# తోగూరు ఆర్థర్ కాంగ్రెస్‌పార్టీలో చేరికపై హర్శం

**: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గ్రందివేముల బాలన్న**

**ఆత్మకూరు మార్చి19,ప్రభాతవార్త:** నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ తోగూరు ఆర్థర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హార్శం వ్యక్తం చేస్తున్నట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గ్రందివేముల బాలన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని చక్రంహోటల్ సమావేశ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో తోగూరు ఆర్థర్ కాంగ్రెస్ పార్టీ కండువ వేసుకోని పార్టీలో చేరారన్నారు. ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయడానికి షర్మిల కృషి చేస్తున్నారన్నారు. రాజన్న బిడ్డ రాజ్యం ఏర్పాటు చేయడం తద్యమని జోష్యం చెప్పారు. నాడు 2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా ఉన్నటువంటి సమయంలో వైఎస్ రాజశేఖరడ్డి పార్టీ పగ్గాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీని 10 సంవత్సరాలు పాటు ప్రజలోకి అధికారంలో తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని తెలిపారు. 2024లో షర్మిల పార్టీ పగ్గాలు పట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి మేదావులను, గొప్ప వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ అభయహస్తం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతినెల రూ.5వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం చాల సంతోషకరమైన పరిణామని తెలిపారు. మేదావులు తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తారని దీమ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రచార, సభలు, ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలి



**ఆత్మకూరు మార్చి19,ప్రభాతవార్త:** రాజకీయ పార్టీ నాయకులు ప్రచారం, సభలు, ర్యాలీల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు అధికారులు, రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం 16.03.2024న హౌస్ ఆప్ పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ కొరకు ఎన్నికల షెడ్యూల్ ప్రచురించడం జరిగిందన్నారు. నాటి రోజు నుంచి ఎన్నికల పూర్తయిన వరకు మోడల్ కోడ్ ఆప్ కండక్ట అమలులో ఉండడం జరుగుతుందన్నారు. బహిరంగంగా ఉన్న బ్యానర్‌లు, వాల్ పోస్టరులు, గోడమీద రాతలు, ప్రచార పోస్టర్లు, స్టికర్లు తొలగించడం జరిగిందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట ను ఉల్లంఘించిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరు పాటించాల్సిందే

**కొలిమిగుండ్ల,మార్చి19,ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నిలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడినందున ఎన్నికల నిబంధనలను ప్రతిఒక్కరు పాటించాల్సిందేనని కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నికల నిబంధనలను అనుసరించి తమ కార్యకలాపాలను నిర్వహించుకోవాలని సూచించారు.నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని సీఐ గోపినాథ్‌రెడ్డి హెచ్చరించారు.సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా వ్యక్తిగత దూషణలు,ప్రచారాలు నిర్వహించి ఇతరులను కించపరిచే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు ఎదుర్కొవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ప్రతిఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి ప్రవర్తించాలని సూచించారు.

# పరీక్ష కేంద్రాల తనిఖీ



**చాగలమర్రి,మార్చి19,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని చాగలమర్రి పదవ తరగతి పరీక్ష కేంద్రాలను డిప్యూటీ డీఈవో స్క్వాడ్ మహబూబ్ బాషా మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆళ్లగడ్డ పరిధిలోని పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు.చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల,సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలల్లోని కేంద్రాలను తనిఖీ చేశారు.పదవ తగరతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని ఎస్ఐ రమణయ్య తెలిపారు.ఈ కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ఆయన మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తును పర్యవేక్షించారు.ఇదిలా ఉండగా డిప్యూటీ డీఈవో(స్క్వాడ్) వెహికల్ గేట్లు తీయించుకుని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్లడంతో పరీక్షలు రాసే విద్యార్థులు కొంత భయాందోళనకు గురికావడం కొసమెరుపు.

# నాటుసారా స్థావరాల పై విస్తృత దాడులు



**బనగానపల్లె,మార్చి19,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని నాటుసారా స్థావరాల పై సెబ్ అధికారులు విస్తృతంగా దాడులు చేపట్టారు. మంగళవారం డీపీఎఫ్ఎస్‌హెచ్‌వో,సెబ్ బనగానపల్లె సిబ్బంది బనగానపల్లె మండలంలోని పసుపల, పలుకూరు గ్రామాల్లో మరియు బనగానపల్లె, అవుకు,కొలిమిగుండ్ల మండలాల్లో దాడులు నిర్వహించినట్లు బనగానపల్లె సెబ్ సీఐ వై.జోగేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడుల్లో శింగపల్లెకు చెందిన ఈడిగ ఆది సుంకయ్య,ఈడిగ మునివరప్రసాద్ గౌడ్‌ల వద్ద 60లీటర్ల సారా అలాగే కొలిమిగుండ్లలో లచ్చమ్మ వద్ద 20లీటర్లు,తుమ్మలపెంట వద్ద 20లీటర్లు,తుమ్మలపెంటలో గుల్లుగాల్ల నాగేంద్ర వద్ద 50లీటర్లు సారా సీజ్‌చేసి ముద్దాయిలను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.ఈ దాడుల్లో సీఐలు వై.జోగేంద్ర,విజయ్‌కుమార్‌లు,ఎస్ఐ పోతులయ్య,మోహన్‌కృష్ణ,అంజాద్‌బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.జనవరి 24వ తేది నుండి మార్చి 19వ తేది వరకు బనగానపల్లె సెబ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన నాటుసారా కేసులు వివరాలు మొత్తం కేసులు 94 అని అరెస్ట్ చేయబడిన ముద్దాయిలు 84మంది,సీజ్ చేసిన సారా 1932లీటర్లు,ధ్వంసం చేసిన బెల్లంఊట 21550లీటర్లు,సీజ్ చేసిన వాహనాలు 4 అని సీఐ వై.జోగేంద్ర తెలిపారు.అదే విధంగా నాటుసారా సేవించడం ఆరోగ్యానికి ప్రమాదకరమని సారాకు సంబంధించిన ఎటువంటి సమాచారమైనా 9440902589 నంబర్‌కు సమాచారం ఇవ్వాల్సిందిగా సీఐ కోరారు.సమచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలి



**నంద్యాల, 19 మార్చి, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సూచించిన ప్రవర్తనా నియమామళిని తూ.చ తప్పక పాటించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల నిర్వహణ, రాజకీయ పార్టీ అభ్యర్థులు చేయాల్సిన ఖర్చులపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను లెక్కించేందుకు ఐదురకాల టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3ఫ్లయింగ్ స్కాడ్స్, 10స్టాటిస్టిక్ సర్వే లైన్స్ టీమ్స్, వీడియో సర్వేలైన్స్ టీమ్స్ పర్యవేక్షిస్తాయన్నారు. దీంతో పాటు పెయిడ్ న్యూస్ రేట్లను, సమావేశాల నిర్వహణకు హాజరయ్యే ప్రజలు ఖర్చు పెట్టే అల్పాహార, భోజనం ధరలు, ఇతర ఖర్చులను నిర్ధారించిన ధరలకు లెక్క కట్టి సంబంధిత పార్టీ లేదా అభ్యర్థి ఖాతాలో పొందుపరుస్తామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు రూ.93లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థి ఖర్చు రూ.40లక్షలకు మించరాదని కలెక్టర్ తెలిపారు.

# జంబులమ్మ దేవర మహోత్సవంలో పాల్గొన్న కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె,మార్చి19,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బుడగజంగాల కాలనీలో గల జంబులమ్మ దేవర మహోత్సవం సందర్భంగా బుడగజంగాల నాయకుడు సంకుల చిన్నస్వామి ఆహ్వానం మేరకు బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రకథల జమ్మయ్య, శివకుమార్, బాలు,శేఖర్, చిన్నసుబ్బరాయుడు,అర్జున్,ఉసేని,టి.బాలు,బుడగజంగాల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని సచివాలయ,ఎంపిడివో కార్యాలయ సిబ్బంది



**చాగలమర్రి,మార్చి19,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రి ఎంపిడివో కార్యాలయం,ఆ కార్యాలయం వద్ద నున్న రెండు సచివాలయాల్లో సమయపాలన పాటించక ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నాయి. మంగళవారం ఎంపిడివో కార్యాలయం పక్కన రెండు సచివాలయాల్లో,ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 10.30గంటలు అవుతున్నా కార్యాలయ సిబ్బంది ఎవరు రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.అక్కడికి పనుల కోసం వచ్చిన ప్రజలు నిరీక్షణ చేయాల్సి వచ్చింది.ప్రభుత్వ పనులు కాలయాపన కాకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలనే సచివాలయాలను ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో సమావేశం నిర్వహించే మండల అధికారుల సమక్షంలోనే సమయపాలన పాటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.అక్కడికి వచ్చిన ఒకరు సిబ్బంది మిగతా సిబ్బంది ఎన్నికల విధులో ఉన్నారని చెప్పడం కొసమెరుపు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ జేసీ రామస్వామి

**కర్నూలుకలెక్టరేట్,మార్చి19,ప్రభాతవార్త:**



కర్నూలు జిల్లాలో సుదీర్ఘ కాలంగా పనిచేసి సేవలు అందించిన రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎస్.రామస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరు అనంతపురంలో కర్నూలు డీసీసీ అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో మాజీ పీసీసీ అధ్యక్షులు,ఏఐసీసీ కార్యదర్శి శైలజనాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా శైలజనాథ్ రామస్వామికి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ రామస్వామి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం తెచ్చి ప్రజల అభిమానం చురగొరన్నారని రాష్ట్రంలో షర్మిలరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని త్వరలో జరగబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాష్ట్రంలో అభ్యర్థుల గెలుపు కోసం తాను కృషి చేస్తానని రామస్వామి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.బాబురావు,డీసీసీ గౌరవాధ్య క్షులు ఉండవల్లి వెంకటన్న,ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న,డీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా,జిల్లా కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ అనంతరత్నం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**దేవనకొండ,మార్చి 19,ప్రభాతవార్త :** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆలూరు వైసిపి సమన్వయకర్త విరుపాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని పి కోటకొండ, దుప్పనగుర్తి, నెల్లిబండ, బండగట్టు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పి కోటకొండ గ్రామ వైసిపి నాయకులు విరుపాక్షికి పూల వర్షం కురిపించి,బాణసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. ఆ గ్రామ రాంబావి ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామస్తుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. పి కోటకొండ గ్రామ బస్‌స్టేజి నుండి బేతపల్లి గ్రామం వరకు అధ్వానస్థితిలో ఉన్న రోడ్డు నిరా ్మణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగుతాయని లేకుంటే అన్ని సంక్షేమ పథకాలు రద్దు అవుతాయన్నారు. మరోసారి వైసిపి ప్రభుత్వానికి ప్రతిఒక్కరు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు,వైసిపి జిల్లా కోశాధికారి మధుసూదన్‌రెడ్డి, ఎంపిపి భర్త లుముంబా,వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు,నాయకులు కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు,స్థానిక ఎంపిటిసి రంగడు,మీనుగ కృష్ణ,రామచంద్ర,లక్ష్మణస్వామి,నీలకంతప్ప,పెద్ద లింగన్న, రామానాయుడు,వివిధ గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అహోబిలంలో శ్రీజ్వాలా నరసింహాస్వామి శేషవాహన ఉత్సవం



**ఆళ్లగడ్డ, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం ఎగువ అహోబిల క్షేత్రంలో శ్రీజ్వాల నరసింహా స్వామి శేషవాహనంపై కొలువై మాఢవీది ఉత ్సవం నిర్వహించారు. రాత్రి చంద్రప్రభ వాహనంలో కొలువై శ్రీభూదేవేరులతో శ్రీజ్వాలా నరసింహా స్వామి భక్తులకు దర్శనమిచా ్చరు. అలాగే దిగువ అహోబిల క్షేత్రంలో శ్రీయోగనృసింహా గరుఢవిమానంలో శ్రీప్రహ్లాదవరదస్వామి యోగనంద నరసింహాస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి హనుమంత వాహనంలో కొలువైన శ్రీప్రహ్లాదవరదస్వామి, భక్తులకు దర్శనమిచ్చారు. మహారాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ అఫ్ ఫారెస్టు వేణుగోపాల్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, మలేషియా ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం వారు ఆలయ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమాలు అహోబిలం పీఠాధిపతి శ్రీశఠగోప యతేంద్ర మహాదేశికన్‌స్వామి వారి పర్యవేక్షణలో నిర్వహించగా, దేవాలయ జనరల్ పవర అటార్ని సంపత్‌స్వామి, ఓఎస్‌డి శివప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్, కమ్యూనికేషన్ అధికారి సేతురామన్, సిబ్బంది, అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీపతినాయుడు, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టిడిపిని వీడి 10 కుటుంబాలు వైసీపీలో చేరిక



**నంద్యాల క్రైం, మార్చి 19, ప్రభాతవార్త:** టిడిపిని వీడి వైసీపీ గూటికి ఊడుమాల్పురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఈసందర ్భంగా మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఊడుమాల్పురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు ఇటీవల నంద్యాల అసె ంబ్లీ టిడిపి అభ్యర్థి బలవంతంగా కండువాలు కప్పి పార్టీలోకి మార్చారని ఇది సరికాదని శిల్పామోహన్‌రెడ్డి అన్నారు. ఈ తప్పును తెలుసుకున్న వారంతా నేడు స్వచ్చదంగా వైసీపీ పార్టీ కార్యాలయానికి చేరవచ్చి తమ తప్పును తెలుసుకున్నామని పార్టీలోకి వచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. సంతోషంగా వీరందరిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగిందన్నారు. గ్రామంలో వైసీపీ బలమైన నాయకులుగా తిక్కారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మురళీదర్‌రెడ్డి, పుల్లారెడ్డి కృషిచేశారని తెలిపారు. నిక్కచ్చిగా నిస్వార్థంతో పనిచేస్తున్న నాయకులకు ఈసందర్భంగా అభినందనలు తెలిపారు. ఉడుమాల్పురం గ్రామం నంద్యాల మున్సిపాలిటిలో చేరడం ద్వారా కొంత మేర అభివృద్ధిలో వెనకబడి ఉందని త్వరలో ఈగ్రామ అభివృద్ధికి శిల్పా రవి కృషిచేస్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఖాదర్, వుశేని, గుర్రప్ప, రఫీ, దస్తగిరి, జమాల్, సిద్దయ్య, కృపా, గిరి, రసూల్, బాష, లింగన్న, చాంద్, మౌలాలి, మద్దిలేటి, హరి, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వాణిజ్య స్థలాల్లో రాజకీయ హోర్డింగ్‌లను అనుమతించవద్దు

**–రోడ్డుపక్కనున్న హోర్డింగ్‌లను అని ్న రాజకీయ పార్టీలకు సమానంగా కేటాయించాలి**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు హోర్డింగ్‌లు, పోస్టర్లు బ్యానర్లు అనుమతించవద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా జిల్లా ఎన్నికల అధికారులను అదేశించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరును అన్ని జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. కలెక్టరు కార్యాలయం నుండి కలెక్టరు డా.కె శ్రీనివాసులు, జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డిలు పాల్ ్గన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు హోర్డిలు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో జిల్లా ఎన్నికల అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్దంగా ఎటువంటి రాజకీయ ప్రచారాని ్న అనుమతించవద్దని సూచించారు. ప్రైవేట్ భవనాలపై వాల్ పెయింట్స్‌కు ఎటువంటి అనుమతి లేదన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రైవేట్ భవనాలపై ఇప్పటికే ఉన్న పెద్ద హోర్డింగ్‌లు, కటౌట్ల భద్రతను నిర్మాణ స్థిరత్వాన్ని ఒకసారి పరిశీలించాలని స్ట్రక్చర్‌లో ఏమాత్రం దృఢత్వం లేకపోయినా ప్రకటనలకు అనుమతించవద్దన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి లిక ్కర్‌లను ఓటర్లను ప్రభావితంచేసే విధంగా పలు రకాల వస్తువులు అ క్రమ రవాణా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన చెక్‌పోస్టులు వున్నచోట వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ పెంచాలని అదేశించారు. రాజకీయ పార్టీలు ఉద్యోగులకు, ఓటర్లకు నగదు బహుమతులు వంటి తాయిళాలు పంపిణి చేసే వంటి అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు.అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించెందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సి-విజిల్ ఫిర్యాదులు నిర్ణిత సమయంలో శతశాతం పరిష్కరించాలన్నారు. ఎన్నికల నోటిపికేషన్ వెలువడే లోపు ఎన్నికల సిబ్బందికి మరో ఒకటి రెండుసార్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే అంశంపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టిపెట్టాలన్నారు.

# ప్రభుత్వ వాణిజ్య స్థలాల్లో రాజకీయ హోర్డింగులకు అనుమతించవద్దు

**నంద్యాల, 19 మార్చి, ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరు గురించి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. కాన్ఫరెన్స్‌లో ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎటువంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించవద్దని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల వస్తువుల అక్రమ రవాణా, సరిహద్దు రాష్ట్రాల నుండి మద్యం రవాణాను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సీ-విజిల్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను పెద్దఎత్తున వినియోగించుకునేల ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే లోపే ఎన్నికల సిబ్బందికి ఒకటి రెండు సార్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే అంశంపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

## పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి



**కొత్తపల్లి,మార్చి19,ప్రభాతవార్త :** పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని మండల తాహసిల్దార్ తిరుపతయ్య పరీక్ష కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల,గోకవరం జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలలో వసతులు కల్పించాలన్నారు.పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజర్ పై ఆరా తీశారు.ఎటువంటి మాస్‌కాపియింగ్ జరగకుండా చూసుకోవాలన్నారు.

## ఏప్రిల్ 4 తరువాత ఇంటర్ ఫలితాలు



**నంద్యాల విద్య, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్ మొదటి, రెండు సంవత్సరాల పరీక్షలు పూర్తి అయ్యాయి. ఇంటర్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలు దిద్దే కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. 23 వేల మంది అధ్యాపకులు పేపర్లు దిద్దే కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఒక్కొక్క అధ్యాపకుడు రోజుకు 30 జవాబు పత్రాలు మూల్యాంకణం చేయాల్సి ఉంది. ప్రధానమైన పేపర్ల పరీక్షల జవాబు పత్రాలు దాదాపుగా దిద్దే కార్యక్రమం పూర్తి అయింది. మైనర్ పరీక్షలు మరికొద్దిరోజుల్లో ముగనియనున్నాయి. ప్రైవేట్ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు పేపర్లు దిద్దే కార్యక్రమానికి రాని పక్షంలో రోజుకు రూ.1000లు జరిమాన చెల్లించాలని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ ప్రత్యేక అదేశాలు జారీచేసినట్లు ఆర్ఐఓ ఎస్ఎస్‌వి గురువయ్యశెట్టి తెలిపారు.

## ఇండియా కూటమిని గెలిపిద్దాం... రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



**నంద్యాల విద్య, మార్చి 19, ప్రభాతవార్త:** దేశంలో మతోన్మాదవాదంతో ప్రభుత్వ సంస్థలన్ని ప్రైవేటీకరణ చేస్తు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తు దేశాధ్యక్షుడి పాలన కోసం తహతహలాడుతున్న బిజెపి ప్రభుత్వానికి అడ్డుకట్ట వేసేందుకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సంజీవులు, భార్గవ్‌ల అధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందని అంబానీ అధానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైయస్ఆర్ పాలన గతి తప్పిందని ఇచ్చిన హామిలు నెరవేర్చకుండా కాలం గడిపిందన్నారు. టిడిపి జనసేన పార్టీలు తిరిగి అధికారం కోసం రాజ్యాంగాన్ని పక్కదారి పట్టిస్తున్న బిజెపి మతతత్వపార్టీతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వీరందరికి సమాధానం చెప్పాలంటే ఇండియాకూటమిని గెలిపించి అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాలో ఎన్నికల కోడ్‌ను అధికారులు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణ కొరకు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొవడానికి సిద్దంగా ఉండాలి



**కర్నూలు విద్య, మార్చి 19, ప్రభాతవార్త:** ధర్మ పరిరక్షణ కొరకు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొవడానికి సిద్దంగా ఉండాలని బజరంగ దళ్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మాలు పాటించడం అవసరమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ అన్నారు. విశ్వహిందూ పరిషత్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కర్నూలు నగర విశ్వహిందూ పరిషత్ యువ విభాగం బజరంగ దళ్‌లో 100 మంది యువకులు చేరారు. ఎన్‌టిఆర్ నగర్ పరిధిలోని హిందూ యువకులు కోట్ల తిమ్మారెడ్డి అధ్వర్యంలో యువనకులంతా దేశం కోసం ధర్మం కోసం విశ్వహిందూ పరిషత్‌లో చేరుతున్నట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ 500 సంవత్సరాల పోరాట ఫలితంగా దివ్య భవ్య రామమందిర నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్ర కన్వీనర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సేవ, సురక్ష, సంస్కార్ అన్న వాక్యంతో పని చేస్తుందని హిందూ సమాజంపై జరిగే దాడులను ఎదుర్కొవడానికి బజరంగ దళ్ పనిచేస్తుందని, ఇటువంటి సంస్థలో పనిచేయడానికి చేరిన హిందూ యువతకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు టిసి మద్దిలేటిలు మాట్లాడారు. రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, రాష్ట్ర సహ సేవా కన్వీనర్ పిపి గురుమూర్తి, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, నగర కార్యదర్శి ఈపూరి నాగరాజు, భగిరథవెంకటేశ్వరస్వామి,కరణంసుధాకర్ పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి

:-టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం),మార్చి 19,ప్రభాతవార్త:** టిడిపి పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాధవరంలో ఉన్నతమ స్వగృహంలో కోసిగి మండలం మూగలదొడ్డి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు రాఘవేంద్రరెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన గుడిసె రాఘవేంద్ర,ఉసేని,నాగేంద్ర, భాష, వెంకటేష్, రాజన్న, తదితర 20 కుటుంబాలు టిడిపితీర్థం పుచ్చుకున్నాయి. వీరికి రాఘవేంద్రరెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును సిఎంగా,నన్ను అనగా రాఘవేంద్రరెడ్డిని ఎంఎల్‌ఏగా గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి,వీరారెడ్డి,మద్దిలేటి,నరసింహులు,దస్తగిరి పాల్గొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి19,ప్రబాతవార్త :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున(ఏ రోజుముందుగా వస్తే ఆరోజు)శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్ 26న ఈ కుంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది.అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు(కొబ్బరికాయలు,గుమ్మడికాయలు,నిమ్మకాయలు, మొదలైనవి సమర్పించడం)ఈ కుంబోత్సవం జరిపించడం ఆనవాయితి.కుంబోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహరతి సమర్పించడం ప్రదాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకోని మహశివరాత్రి బ్రహోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం రోజున అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి,ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ డి.పెద్దిరాజు దంపతులు పరవేక్షకులు బి.శ్రీనివాసులు,అర్చకస్వాములు పాల్గోన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..



**కోసిగి, మార్చి 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసిగిలోని వడ్డేగేరిలో మృతి చెందిన ఈడిగ హనుమంతు(65) అనే వృద్ధుడు మంగళవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందాడు.. ఈ విషయంను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డికి సమాచారంను కాలనీ వైకాపా ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు వారి దృష్టికి తీసుకెళ్లారు...దీంతో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డిలు మృతి చెందిన హనుమంతు అంత్యక్రియలకు సంబందించి రూ.10వేలు ఆర్థిక సాయం చేసారు.. ఈ మేరకు మురళీమోహన్‌రెడ్డి యూత్ సభ్యులు కొరివి నాగరాజు, వార్డు ఎంపీటీసీ భర్త గానుగ వీరస్వామి, ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా వారు మృతుడి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం రూ.10వేలు నగదును వారి కుటుంబ సభ్యులు నాగవేణికి అందజేసారు.. మృతుడి ఈడిగ హనుమంతు కుటుంబానికి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డిలు అండగా ఉంటారని వారు తెలియజేసారు. వైకాపా కార్యకర్తలు చాకలి వేమారెడ్డి, చింతకుంట రాముడు, అరికెరి వెంకటేశ్, వడ్డేవీరేష్, కొరివి గోపాల్, తదితరులు పాల్గొన్నారు..

## కుమార స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి19,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యాస్వామి (కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## శాంతి బద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు : టుటౌన్ సిఐ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి19,ప్రభాతవార్త :** శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామములో శాంతిబద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగతుందని అసాంఘిక శక్తులకు సుండిపెంట టుటౌన్ సర్కిల్ ఇన్స్‌పేక్టర్ జె.రమేష్ కుమార్ తెలిపారు.ఎన్నికల నియమావళీ,నిబందనలు అములులో ఉన్నాయని కాలనీ ఎటువంటి అల్లర్లు కాని దౌర్జన్యాలుకాని ఎవరైన పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుతుగుతుందని వివరించారు.శాంతి బద్రతల పరిరక్షణలో బాగంగా పోలిస్‌శాఖ పనిచేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా మద్యం దుఖాణాలు సమయపాలన పాటించాలని,సారా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాలనీ ప్రజలు ఎక్కడైన అల్లర్లు జరుగుతే తక్షణమే పోలిస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈక్రమంలోనే ప్రజలకు పోలిస్‌శాఖ ఫ్రేండ్లీ పోలిస్‌లా పనిచేయడం జరుగుతుందని అన్నారు.కాగా రాత్రి వెళ్లలో పోలిస్ గస్తి తిరుగుతుందని ప్రజలందరు సహాకరించాలని చెప్పారు.

## కరిడిగుడ్డం మంగమ్మ అవ్వను దర్శించుకున్న అర్జున్



**ఆలూరు,మార్చి 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరిడిగుడ్డం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అవధూత మంగమ్మ అవ్వ రథోత్సవం సందర్బంగా ఎల్లార్తి అర్జున్ వాల్మీకి శ్రీశ్రీశ్రీ అవధూత మంగమ్మ అవ్వను దర్శించుకున్నారు. కరిడిగుడ్డం మల్లేష్ ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశానికి హాజరై,హరికృష్ణ పిలుపుమేరకు గ్రామంలో వెలసిన శ్రీ మంగమ్మ అవ్వ రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవం,గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్లార్తి అర్జున్ వాల్మీకిని యువ నాయకులు మల్లేష్,హరికృష్ణ,రాము తదితరులు శాలువా,పూలమాలతో సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి యువకులకు ఆదర్శంగా నిలబడాలని కొనియాడారు. మేము మీ వెంటే ఉంటామని నీ గెలుపుకు మావంతుకృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జున్ యువసేన టీం ఎల్లార్తి బోయ శీను,గొల్ల నాగరాజు,అంజి,శేషు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి ముసుగు తొలగించాలి



**నందికొట్కూరు,మార్చి 1,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల సంధర్భంగా ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి రాములు విగ్రహానికి ముసుగు వేయడం దారుణమని వెంటనే ముసుగుతొలగించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.దాసుకు వారు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతు పొట్టిశ్రీరాములు ఏరాజకీయ పార్టకి చెందిన వ్యక్తి కాదని, ఆయన ప్రత్యేక రాష్ట్రం తెలుగుభాష ఔన్నత్యం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహానీయుడని, కాని ఎన్నికలు పురస్కారించుకొని ముసుగు వేయడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేవారు.వెంటనే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే శ్రీరామలు విగ్రహానికి వేసిన ముసుగును తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగ సత్యనారాయణగుప్త,శ్రీనువాసులు,రాజు, పార్తసారధి, దేశెట్టి శ్రీనువాసులు,భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి



**నందికొట్కూరు,మార్చి 19,ప్రభాతవార్త:** తల్లిదండ్రులు బాల్య వివాహాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని దాని వలన కలిగే అనర్థాలను సి.డి.పి.ఓ. కోటేశ్వరీ వివరించారు. మంగళవారం స్తానిక బసిరెడ్డి డిగ్రీకళాశాలలో బేటి బచావ్ బేటి పడావ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు తల్లిదండ్రులు తమ కొడుకులనే కాదు కుమార్తెలను కూడా వారితో సానంగా చదివించాలని అప్పుడే వారికి సాజంలో గౌరవం పెరుగుత ందని,ఉద్యోగవకాశాలు పొంది ఆర్థికంగా నిలబడుగుతారని ఆమె తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఆడపిల్లను రక్షిదాం-ఆడపిల్లను చదివిందామని,మహిళలు చట్టాలపై అవగాహన పొందాలని ఆమె సూచించారు. అనంతరం ఆడపిల్లలను చదివిందామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యామలాదేవి, శృలతా, అమీన్,సంధ్యారాణి, ఐ.సి.డి.యస్.సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, వేంకటేశ్వరమ్మ, అనురాధ, కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## భక్తులకు భరణం... శ్రీ బసవేశ్వరుడి కారుణ్యం..

:-నేడు జంపాపురంలో శ్రీ బసవేశ్వర జాతర



**కోసిగి, మార్చి 19, ప్రభాతవార్త :** భక్తుల పాలిట కల్పతరువుగా... కొలిచిన వారికి భరణంగా శ్రీ బసవేశ్వర స్వామి కారుణ్యం కలుగుతోందని, ముఖ్యంగా తమకు ఇష్ట ఇలవేల్పుగా మారిన జంపాపురం బసవేశ్వరస్వామి(నందీశ్వరుడు) దిన దిన ప్రవర్థమానంగా వెలుగొందుతూ నిత్యం పూజలందుకుంటున్నాడు. ప్రతి ఏటా ఫాల్గుణమాసం శుద్ధ ఏకాదశినాడు ఈ స్వామికి రథోత్సవం నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే బుధవారం కోసిగి మండలంలోని జంపాపురం గ్రామంలో శ్రీబసవేశ్వరస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ బసవేశ్వర స్వామికి ప్రత్యేక చరిత్ర వున్నట్లు గ్రామ పెద్దలు, పూర్వీకులు చెప్పుకుంటున్నారు.పూర్వం తమలాపాకులకు నిలయమైన రాంపురం తోటల్లో ఆకులు(తాంబూళంకు చెందిన ఆకులు) విపరీతంగా పండేవి. అయితే ఆకులను నందీశ్వరుడు ప్రతి రోజు రాత్రి వేళ ఇష్టంగా మేస్తుండటంతో ఆకులు పండించే రైతులు ఆందోళన చెందారు. అలాగే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమ ఆకులను దొంగతనం చేస్తూపోతున్నారని గమనించిన రైతులు గ్రామస్థులతో చర్చలు జరిపి ఓ రాత్రి వేళ కాపుకాచారు. యధావిదిగా బసవేశ్వరుడు ఆకుల మేసేందుకు అర్థరాత్రి వేళ తోటలో ప్రవేశించాడు. కాపు కాచిన రైతులు, ప్రజలు తోటలో నుండి వస్తున్న శబ్దాన్ని గ్రహించి చూడగా నంది ఇష్టానుసారంగా మేత మేయడం గమనించారు. వెంటనే దానిపై దాడి చేసేందుకు ప్రజలు ప్రయత్నించగా తప్పించుకుని పరుగెత్తింది. ప్రజలు, రైతులు కూడా దానిని వెంబడించారు. పరుగెత్తే సమయంలో ఒక పెద్ద వాగు అడ్డం రాగా ఆ నంది ఆ ప్రాంతం నుండి జంపాపురం గ్రామంలోకి ఒక్క దూకున దూకి శిలగా మారినట్లు కథలుగా చెప్పుకుంటున్నారు. అప్పటి నుండి రైతులు పండించిన ఆకుల తోటలు రాలిపోవడం, వాడిపోవడం జరుగుతుండటంతో విషయాన్ని గ్రహించిన కొంత మంది పెద్దలు శిలగా మారిన బసవేశ్వరుడికి ఆకులతో పూజలు చేస్తూ నైవేధ్యం సమర్పించి తమ తప్పును మన్నించమని కోరడంతో అప్పటి నుండి నేటి వరకు రైతులకు ఆకుల పంట మంచి దిగుబడి వచ్చి ప్రజల కష్టాలు తొలిగాయి. దీంతో ప్రతి ఏడాది జంపాపురం గ్రామంలో రథోత్సవాన్ని జరపడం ఆనవాయితీగా మారింది. గ్రామంలో వెలసిన బసవేశ్వరస్వామికి గుర్తుగా భక్తితో గ్రామంలో దాదాపు 80శాతం మంది ప్రజలకు 'బసవ" అనే పేరు వచ్చేలా ప్రతి ఒక్కరికి బసవ పేర్లు ఉండటం విశేషం. రథోత్సవానికి ముందుగా రాంపురం నుండి ఆకులు పల్లకిలో వచ్చిన తరువాతనే రథం కదిలిస్తారు. మండలంలో కోసిగి ఎల్లమ్మ జాతర తరువాత అంతటి ప్రాముఖ్యాన్ని ఈ జాతర సంతరించుకుంది. ఆదోని డివిజన్ పరిధిలో నందికి గుడి కట్టడం ఇక్కడి ప్రత్యేకత. ఈ ఉత్సవాలను మండలం లోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు పక్క మండలాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సారి గ్రామంలోని యువకులు కలసి క్రీడలను, పరుగు పందెంలను ఏర్పాటు చేసారు.. ఇక సార్వత్రిక ఎన్నికల కోలాహలం మొదలవడంతో రాజకీయ పార్టీల నేతలు ఈ ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.. ఇందులో భాగంగానే మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి, ప్రదీప్‌రెడ్డితో పాటు మురళీధర్‌రెడ్డి, తదితర ప్రముఖులు హజరయ్యే అవకాశం ఉంది. . గ్రామంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా అందరు కలసి ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. అంతేకాక ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ప్రసాద్ నేతృత్వంలో ఎస్ఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.

## ప్రశాంతతకు భంగము కలిగిస్తే కఠిన చర్యలు



**కోవెలకుంట్ల,మార్చి 19,ప్రభాతవార్త :** పచ్చయని పల్లెల్లో ప్రశాంతతకు భంగము కలిగిస్తే కఠిన చర్యలు తప్పవనిచ సిఐ జయచంద్రహెచ్చరించారు.సార్వత్రికక ఎన్నికల విదుల్లో బాగంగా మంగళవారము కోవెలకుంట్ల సిఐ జయచంద్ర నేతృత్వంలో సంజామల పోలీసు స్టేషన్ పరిదిలోని నోస్సం అక్కంపల్లె గ్రామాల్లో యస్ఐ రమేష్‌రెడ్డి బియస్‌యఫ్ ఇస్పెక్టరు విక్రమ్ సింహా అద్వర్యంలో కవాత్ నిర్వహించారు ఈసందర్భముగా అక్కడున్న ప్రజలతో అయన సమావేషము ఏర్పాటు చేశారు ఈసందర్భముగా సిఐ మాట్లాడుతూ ఈరెండు గ్రామాలు ముందే సమశ్యాత్మక గ్రామాలుగా రికార్డులో ఉన్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో మ ఈఓటును ప్రశాంతముగా స్వేచ్ఛగా వేసుకోవాలని అలా కాకుండా పోలీసులు విదులకు భంగము భంగము కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వలసలు వెళ్లకుండ ఉన్నచోటే ఉపాధి పనులు చేసుకోవాలి



**దేవనకొండ,మార్చి 19,ప్రభాతవార్త :** రైతు కూలీలు వలసలు వెళ్లకుండ ఉన్నచోటే ఉపాధి పనులు చేసుకోవాలని సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేయాలన్నారు. రోజుకు దినసరి కూలీ రూ.250లు ఉందని వలసలు వద్దు..ఉపాధే ముద్దు..అన్నారు. ఉన్నచోటే పనులు ఉండగా పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లొద్దని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఖాజీవాడ మసీదు పేష్మామ్‌ను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్,మార్చి19,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఖాజీవాడకు చెందిన అక్తర్ మహమ్మద్ మియా ఇటీవలే కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి మహబూబ్ మియాను పరామర్శించారు.అనంతరం వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

**అబ్దుల్ కరీమ్‌ను పరామర్శించిన బీసీ రాజారెడ్డి :** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కరీంబాగ్ కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ కరీమ్ కాలుకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మంగళవారం ఆసుపత్రి వద్దకు వెళ్లి అబ్దుల్ కరీమ్‌ను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి డాక్టర్‌తో మాట్లాడి అబ్దుల్ కరీమ్‌కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అలాగే అబ్దుల్ కరీమ్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని బీసీ రాజారెడ్డి భరోసానిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,వెల్కం ఫోటోస్టూడియో అల్తాఫ్,ఇస్మాయిల్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు..కెఈ శ్యాంబాబుల గెలుపే అంతిమ లక్ష్యం..



**మద్దికెర,మార్చి 19,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని 2024లో ముఖ్యమంత్రిని చేయడం..టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ శ్యాంబాబుని ఎమ్మెల్యేగా గెలిపించడమే మా యొక్క అంతిమ లక్ష్యమని మద్దికెర టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రామాంజనేయులు అన్నారు. మంగళవారం సాయినగర్ కాలనీ నందు నిర్వహించిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇంటింటికి వెళ్లి టిడిపి గెలిస్తే మన భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుందన్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు సిఎం హోదాలో రాష్ట్రంలో ఉంటున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ భాషా,మాస్టర్ టైలర్, బొల్లోపురం చంద్ర, ఆవుల నాగరాజు తదితరులున్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e- tendering for purchase of Soyabean: JS 335/ JS 9305, KDS 726 & KDS 753 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website **https://indiaseeds.enivida.com from 21.03.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com**. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 15.04.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 15.04.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg(Soya) / NSC-HYD2023-24/**
**Date: 19.03.2024**

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**

### కుందు నదిలో కులషిత నీరుతో..

# ఎండుతున్న రబీ పంటలు







**కోవెలకుంట్ల, మార్చి 19, ప్రభాతవార్త :** నంద్యాల, కడప జిల్లాలప్రజలకు జీవనాదరమైన కుందు నదిలో కులషిత నీరు వస్తుంద్బముతో అటు త్రాగు నీటితో పాటు సాగు నీరు కూడా పూర్తిగా కలిషిలము అయ్యాయని రైతులు అంటున్నారు. కడప నంద్యాల జిల్లాల్లో దాదాపు 30గ్రామాల ప్రజలకు తాగు నీరు, సాగు నీటితో ముడి పడి ఉన్న కుందూ నీరు నంద్యాల ల్లోని ఒక ఫ్యాక్టరీ పుణ్యమా అంటు పూర్తిగా కలిషితము అవుతోంది. కుందూ అదారముగా రెండు జిల్లాలో ఉన్న ప్రలజకు రైతులకు తాగు నీటి అవసరాలతో పాటు కుందూ వెంట ఉన్న పొలాలల్లో రైతులు విద్యుత్ మోటార్లు అమర్చుకుని లక్షలాది ఎకరాల్లో రెండు పర్యాయాలు పంటలు సాగు చేస్తు జీవిస్తున్నారు ఇలాంటి తరుణంలో ఈఏడాది రైతులు కుంద అనుసందానము నంద్యాల జిల్లాలో ఏలాది ఎకరాల్లో అరుతడి పంటలను సాగు చేశారు. ముఖ్యంగా నంద్యాల, బండిఅత్మకూరు, వెలుగోడు, కోవెలకుంట్ల , ఉయ్యాలవాడ, పెద్దమో డియం మండలాల్లో రైతులు రబీ సాగు కింద వెరుశనగ పంటను సాగు చేశారు. అయితే రెండ పంటకు సాగు నీరు ఇవ్వలేమని ప్రభుత్వం ప్రకటించింది కాని కనీసమే తాగు నీటి కోసమైప నీరు వస్తుంది అడపా దడపా నీటితో వేరుశనగ పంట పండుతుందనే రైతులు కొండంత అశలో ఈ పంటను సాగు చేశారు ఇటీవల తాగు నీటి కోసం రిజర్వాయరు నుండి నీటిని కుందు వదలడము జరిగింది. దీనితో కుందూ పరివాహ ప్రాంతము వెంటనే ఉన్న రైతులు సాటు చేసిన తరుతడి పంటలకు నీటికి పెట్టుకున్నారు. అందులో బాగంగా గుల్లదుర్తి గ్రామంలో వేగుగోపాల్‌రెడ్డి అనే రైతులు తాను సాగు చేసిన 5ఎకరాల వేరుశగన పంటనీటిని వదలిడము జరిగింది. అయితే నీటిని వదలిని పిదప పంట మొత్తం ఎండుతుందని రైతు అంటున్నారు. కేవలము నంద్యాలలో ఉన్న ఒక ప్యాక్టరీలోకి విషపు వాయువును కుందూలోకి వదలడముతో నీరంతా కలుషితము అవుతుందని చెప్పారు. కావును ప్రభుత్వం తనతను అదుకోని అప్యాక్టరీ వల్ల కలిషితము అవుతున్న క్డను కాపాడాలని కోరుతున్నారు.

# ఉగాది ఏర్పాట్లపై సమన్వయ సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 19, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో ఏప్రిల్ 6వ తేది నుండి 10వ తేది వరకు జరుగనున్న ఉగాది మహోత్సవాలు 5 రోజులపాటు జరుపనున్న నేపధ్యాంలో నిర ఇవహణ ఏర్పాట్లపై కార్యలయంలోని సమావేశ భవనంలో కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు ఆధ్యక్షతన స్థానిక వివిధ శాఖల అదికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక తహశీల్దార్ గుర్రప్ప, సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రమేష్‌కుమార్, ఎస్. ఐలు గంగయ్య యాదవ్, లక్ష్మణ్‌రావు, అగ్నిమావకశాఖ స్టేషన అధికారి ఆయూబ్‌ఖాన్, మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రీవాణి, దేవస్థానం వైద్యశాల అపోలో వైద్యులు డాక్టర్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దేవస్థానం అన్ని విబాగాలకు యూనిట్ అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యనిర్వహణాదికారి మాట్లడుతూ ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యాలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈక్రమంలోనే వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏర్పాట్లన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని ఆదికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్ల జరిగే అయా కైంకర్యాలన్నింటిని ఎలాంటి లోపం లేకుండా పరిపూర్ణంగా జరగాలని వైధిక సిబ్బందికి సూచించారు. అదే విధంగా కాలినడకన వచ్చే భక్తులకు మంచినీటిని అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. లక్షాలాది సంఖ్యాలో వచ్చే భక్తులకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేంకు ఔషదాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షేత్రంలో పారిశుధ్యం ఎప్పటికప్పుడు తోలగించాలని అన్నారు. భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా కన్నడ భాషలో విస్తృతంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్, శ్రీశైల ప్రభ విబాగాన్ని అదేశించారు. ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థం అయా ప్రాంతాలలో తాత్కలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ సమాచార కే ంద్రలలో కన్నడ ప్రాంతాల స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసుకోని వారి సహకారంతో భక్తులకు తగు సమాచారాన్ని అందజేయాలన్నారు.



## ప్రతి చిన్న సంఘటనను వీడియోగ్రఫీ తీయాలి

**- జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి**



**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్ వీడియో గ్రాఫర్లు ఎన్నికలకు సంబంధించిన ప్రతి చిన్న సంఘటనను వీడియోగ్రఫీ చేయాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీ హాల్‌లో అన్ని టీమ్‌ల వీడియో గ్రాఫర్లు వచ్చిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, విఎస్టి టీమ్‌ల వీడియోగ్రాఫర్లు నిష్పక్షపాతంగా పార్టీలకతీతంగా ప్రతి చిన్న సంఘటనను వీడియో తీసి సంబంధిత టీమ్‌ల అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి వ్యతిరేకంగా ఉన్న ప్రతి అంశాన్ని చిత్రీకరించాలన్నారు. అలాగే అభ్యర్థులు ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సమావేశానికి హాజరయిన ప్రజలు, సమావేశానికి అయ్యే ఖర్చు, ఓటర్లకు పంపిణి చేసే వస్తువులు, వినియోగించిన వాహనాలు తదితరాలన్నింటిని వీడియో గ్రఫీ కీలకమన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ప్రతిఒక్కరికి షాడో టీమ్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ఉల్లంఘనకు సంబంధించి సాక్షాధారాలతో వీడియో గ్రఫీ ఉంటే రిపోర్ట్స్ అధారంగా ప్రతిపాదనలు సిద్దం చేసి ఈసిఐకి పంపుతామన్నారు. వీడియో గ్రాఫర్లు షిఫ్ట్‌ల ప్రకారం సంబంధిత టీమ్‌ల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో ఎస్ డి సి కామేశ్వర్‌రావు వీడియోగ్రఫీ తీయాల్సిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా విషదీకరించారు. సమావేశంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, మైనింగ్‌శాఖ ఏడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ I నుంచి పదవతరగతి స్పాట్ వాల్యుయేషన్

**- ప్రభుత్వ పరీక్షల డైరెక్టరు అదేశాలు జారీ**



**నంద్యాల విద్య, మార్చి 19, ప్రభాతవార్త:** ఈనెల 30వ తేది వరకు పదవతరగతి పరీక్షలు పూర్తికానున్నాయి. ఏప్రిల్ 1 నుంచి 8వ తేది వరకు పదవతరగతి జవాబు పత్రాలు దిద్దే కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించాలని ప్రభుత్వ పరీక్షల డైరెక్టరు డి దేవానంద్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు ఆర్‌సి నం.150/జె-2 2024 మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. పరీక్షలు దిద్దే కార్యక్రమాన్ని పకడ భందిగా నిర్వహించాలని అయా సెంటర్లలో అన్ని వసతులతో పాటు సబ్జెక్టుల వారిగా అర్హులను మాత్రమే జవాబు పత్రాలు దిద్దేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని అదేశించారు. అసిస్టెంట్ ఎగ్జామినర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్‌లు అందరికి ఏప్రిల్ 1న బార్‌కోడింగ్ విధానంపై ఓరియేంటేషన్ ప్రొగ్రామ్ శిక్షణాకార్యక్రమం నిర్వహించాలన్నారు అదేరోజు సాయంత్రం పేపర్లు దిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు నిర్వహించే జవాబు పత్రాల కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దిగ్విజయంగా పూర్తిచేయాలని ఆయన అదేశించారు. రాష్ట్రంలోని ఆర్జేడిలు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం

**:- ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ**



**ఆదోని రూరల్, మార్చి 19, ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ చాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలు ఉండగా 26మంది రూట్ ఆఫీసర్లు మరియు సెక్టరల్ ఆఫీసర్లను నియమించామన్నారు. నియోజకవర్గంలో 2,57,529మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో పురుషులు 1,27,798మంది, మహిళలు 1,29,682మంది ఉన్నారన్నారు. థర్డ్ జెండర్ 49మంది ఓటర్లు ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 26రూట్స్ ఉండగా నలుగురు నోడల్ ఆఫీసర్లును నియమించామన్నారు. అందులో అర్బన్ 14, రూరల్ 12 ఉండగా అర్బన్‌లో నోడల్ ఆఫీసర్స్‌గా మున్సిపల్ కమీషనర్, అసిస్టెంట్ కమీషన్‌ను నియమించినట్లు తెలిపారు. రూరల్‌లో ఎంపిడిఓ మరియు ఈఆర్‌డిలను నోడల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్(ఎంసిసి) అమలును పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సీవిజిల్ యాప్‌కు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని మరింత బలోపేతం చేసి యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులకు 100ని॥ల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కమీషన్ నియమించిన నిబంధనలు ప్రతిఒక్క పార్టీ వారు పాటించి సహకరించాలని సబ్ కలెక్టర్ కోరారు. ఎన్నికల ఖర్చులపై రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై ఎన్నికల వ్యయ అంచనా అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ నివృత్తి చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతిఒక్క అభ్యర్థి రూ. 40లక్షల వరకు ఖర్చు చేయవచ్చన్నారు. ప్రతిఒక్క ఖర్చుపై ఆడిటింగ్ మరియు మానిటరింగ్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసీనా సుల్తానా, కమీషనర్ రామచంద్రరెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వరరెడ్డి, ఎంపిడిఓ విజయ్ శేఖర్ రావు, డిఎల్‌పిఓ కార్యాలయపు పరిపాలనాధికారి వీరభద్రప్ప, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూనిట్ వైజ్‌గా అటెండెన్స్ రిజిస్టర్‌లను ప్రాపర్‌గా మెయింటెన్ చేయాలి



**కర్నూలు అర్బన్, మార్చి 19, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్‌ఓడిలతో ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పటల్‌పై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా. వి. వెంకటరంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ అన్నివిభాగాల్లో టార్గెట్లను బాగా పూర్తిచేశారు. అనంతరం కొన్ని విభాగాలకు ఆరోగ్యశ్రీ టార్గెట్లను మరిన్ని పెంచుతున్నట్లు తెలిపారు. పలు విభాగాల జనరల్ మెడిసిన్, ప్లాస్టిక్ సర్జరీ, న్యూరాలజి విభాగాలకు సంబంధించి ఈ హాస్పటల్ ఇంప్లిమెంటేషన్ ఇంకా బాగా చేయాలని సంబంధించిన హెచ్‌ఓడిలను అదేశించారు. అసుపత్రిలోని అన్ని విభాగాలలో యూనిట్ వైజ్‌గా అటెండెన్స్ రిజిష్టర్‌లను ప్రాపర్‌గా మెయింటెన్స్ చేయాలని హెచ్‌ఓడిలకు అదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన కొత్త వెబ్‌సైట్‌ను రూపొందించడం జరిగిందని ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచాలి అనంతరం మంచిగా డిజైన్ చేయడానికి అయా విభాగాధిపతుల సలహాలు సూచనలు తెలియజేయాలని సూచించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలైన ఏఎంసి, ఎస్ఐసియు, ఓటి విభాగాలలో కొత్త ఏసి మిషిన్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుప త్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిని స్పాల్ శ్రీహరి, సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వర్‌రావు, ఆర్ఎంఓ డా. వెంకటరమణ, హెచ్‌ఓడిలు డా. శ్రీనివాసులు, డా. రాజశేఖర్, డా. రాధారాణి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా. శివబాల నగాంజన్, డా. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాగంటిక్షేత్రంలో పుష్ప-2 షూటింగ్



**బనగానపల్లెరూరల్, మార్చి 19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు మంగళవారం పుష్ప-2 సినిమా షూటింగ్ జరిగింది. ఈ మేరకు 2022 సంవత్సరంలో మైథిలి మూవీమేకర్స్ బ్యానర్ పై షుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథనాయకుడిగా నటించి విడుదలైన యాక్షన ఎంటర్‌టైనర్ తెలుగు సినిమా పుష్ప బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. అలాగే ఆ సినిమా సీక్వెల్‌గా పుష్ప-2 చిత్ర నిర్మాణం వివిధ లోకేషన్లల్లో చిత్రీకరణ జరుపుకుంటుంది. ఇందులో భాగంగానే పుష్ప సినిమాలో క్లైమాక్స్‌లో వచ్చే హీరో వివాహ సన్నివేశం కొనసాగింపుగా వచ్చే ఒక సన్నివేశాన్ని యాగంటి క్షేత్రం ఆవరణంలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి గుహలో చిత్రీకరణ చేశారు. దర్శకుడు షుకుమార్ దర్శకత్వంలో జరిగిన ఈ చిత్రీకరణలో హీరోయిన్ రష్మిక, నటి రమ్యకృష్ణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బలంగా సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్న టిడిపి

**కర్నూలు న్యూసిటి, మార్చి 19, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 19వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ శంఖారావం కార్యక్రమంలో భాగంగా కాలనీలోని సమస్యలు తెలుసుకుంటూ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను పాణ్యం టిడిపి అభ్యర్థి గౌరుచరితారెడ్డి ఎండగడుతున్నారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జీ తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, నియోజకవర్గ వాణిజ్యవిభాగం అధ్యక్షుడు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, వార్డు నాయకులు పల్లె రఘునాథ్‌రెడ్డి, వంగాల జనార్థన్‌రెడ్డి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసి చైర్మన్ శ్రీరాములు, అయ్యస్వామి, వార్డు నాయకులు, బూత్ కమిటీ మెంబరు స్వాతి, కాలనీ ఇంచార్జ్ రమేష్‌యాదవ్, పాండు, మౌలాలి, గంగులు, సముయేలు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, నాగరాజు, పాపయ్య, టీచర్ జగదీష్, జనసేన పార్టీ నాయకులు మంజునాథ్ మల్లేశ్వరీ, కొండల్ ప్రవీణ్‌రెడ్డి కరీష్, యువకులు ప్రణిత్‌రెడ్డి, సువర్ణ, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి, దోపిడిలో వైసిపి నాయకులు పోటీ పడి దోచుకున్నారు - బిసి



**కోవెలకుంట్ల, మార్చి 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఐదు సంవత్సరాల పాటు వైసిపి పాలను అవినీతి దోపిడికి వైసిపి నాయకులు పోటీ పడ్డారని మాజీ యంయల్ఏ బిసి జనార్థనరెడ్డి అరోపించారు. సూపరు సిక్సు కార్యక్రమంలో బాగంగా మంగళవారము కోవెలకుంట్ల పట్టణంలోని సీతారామ నగరులో పర్యటించారు. అక్కడి నాయకులు బిసి ఘన స్వాగతము కలికారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ప్రజాగళము సభ భద్రతా వైఫల్యాలపై విచారణ చేపట్టాలని కోరారు. ముఖ్యంగా దేశ ప్రదాని సభకు హజరైతే నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు. అందుకే పోలీసు ఉన్నతాదికారిపై చీఫ్ ఎలక్షన్ కమీషనరు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మంది జనం తోస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు శోద్యము చూడటము దేనికి సంకేతమని అని ప్రశ్నించారు. బిజేపి టిడిపి జనసేన తొలి ఎన్డీఏ సభ నబూతో న భవిషత్తు అన్నట్టు విజయవంత మైందన్నారు. మూడు పార్టిల కార్యర్తలు అబిమానులంతా సభలో పాల్గొని విజయవంతమ చేశారు. అయితే ట్రాపిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేక పోయారు ప్రదానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టము చేశారు. ఏపి ప్రజల కష్టాలు తనకు తెలుసుని వచ్చే ఐదే ఏళ్లలోఎంతో కీలమైనదని అయన చెప్పారు. ఏపి ప్రజలకు అండగా ఉంటాని ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అబివృద్ధి అగిపోయిందని అవినీతి దోపిడిలో అదికార వైసిపి నేతులు పోటీ పడ్డారని సభద్వారా ప్రతా స్పష్టంచేశారన్నారు. ఏపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరిపేట సభద్వారా తెలుస్తోంది. ఈ అరాచక పాలనకు అంతము పలుకూదామని ప్రదాని పిలుపు నిచ్చాడని చెప్పారు.. అరోగ్యశ్రీ సహా అనేక పథకాలకు కేంద్రము నిదులిస్తున్నా ఏపి ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటుదని ప్రదాని మాటల్లో చెప్పాడని చెప్పారు. 2024లో సైకో పాలనను అంతము చేసి తెలుగు దేశం, బిజెపి జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలును నిచ్చారు. ఈ కార్యక్రమంలో బివిప్రసాదరెడ్డి గడ్డంనాగేశ్వరరెడ్డి పెనుగొండ రాజశేఖరు,

## రహదారి మలుపులకు సైడ్ గోడవాల్స్ నిర్మాణం...!



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 19, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల నుండి నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యాం వంతెన వరకు రహదారి మలుపులకు సైడ్ గోడ వాల్స్ నిర్మాణ పనులు చేయడం జరుగుతందని నంద్యాల జిల్లా ఆర్ అండ్ బి శాఖ ఈఈ శంకర్‌రెడ్డి తెలిపారు. రహదారి సైడ్ వాల్స్ గోడ నిర్మాణ పనులకు గత ఏడాతదిలో టెండర్ల ప్రక్రియ ముగిసిందని అన్నారు. ఈ రహదారి వెంట ఎక్కడైతే గోడలు పడిపోయి ప్రమాదకరంగా ఉంటాయే అక్కడ పనులను చేయడం జరుగుతుందని వివరించారు. ఈ నేఫధ్యాంలోనే 1.2 కిలోమీటర్ల మేర ఎక్కడైతే గోడలు ధ్వంసం అయిఉంటాయో అక్కడక్కడ బిట్లు బిట్లుగా ఈ పనులు చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా సైడ్ వాల్స్‌కు అనుకూలం లేనిచోట మెటల్ క్రాస్ బ్యారియర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మొత్తం అంచన వ్యయం రూ. 3 కోట్ల 05 లక్షల వ్యయంగా ఉందని తెలిపారు. ఈక్రమంలోనే గుత్తేదారునికి అటాచ్‌మెంటు చేసిన పనుల నిర్మాణ వ్యయం రూ. 2 కోట్ల 80 లక్షలతో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క టెండర్‌ను శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ రావులపాలేం వారు దక్కించుకోవడం జరిగిందని పేర్కన్నారు.

## ముస్లీం మైనార్టీ అభివృద్ధికి కృషిచేస్తా



**నంద్యాల క్రైం, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీ జాయింట్ సెక్రెటరీగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డికి రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ షేక్ గౌస్ పీరా పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగృహంలో గౌస్‌పీరా, ముస్లీం మైనార్టీ పెద్దలు శిల్పా మోహన్‌రెడ్డికి కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనను గుర్తించి ఈపదవి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ముస్లీం మైనార్టీలతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే శిల్పా రవి సారధ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రతిపక్ష టిడిపి నాయకులు నంద్యాల పట్టణంలో అభివృద్ధి జరగలేదంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే అభివృద్ధి అంటే ఏమిటో తెలుసో_ందన్నారు. వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తు పేద ప్రజలకు ఎంతో సహకారం అందిస్తుందన్నారు. కేవలం 35వ వార్డులో ఇటీవల రూ. 3.65 కోట్లతో ప్రధాన రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విజయానికి తనవంతు కృషిచేస్తానన్నారు.

### వెసవిలో ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు

# తాటినుంజలు..



**-కూల్‌ఫ్రూట్స్ తాటినుంజలు...**

**-ఆరోగ్యానికి తాటినుంజలు ఎంతో మేలు...**



డాక్టర్ ఖాద్రీ

**గోనెగండ్ల మార్చి 19 ప్రభాతవార్త :** ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవడానికి కూల్‌ఫ్రూట్స్, తాటినుంజలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని యూనాని డాక్టర్ యస్ఏయస్ ఖాద్రీ తెలిపారు. డాక్టర్ ఖాద్రీ మాట్లాడుతూ ... ప్రకృతిలో ఎన్నో వింతలు జరుగుతుంటాయని, దాని కారణంగా వచ్చే ప్రతి సమస్యకు విరుగుడు ఉండనే ఉంటుందని తెలిపారు. ఒక వైపు ఎర్రటి ఎండ మనుషులకు చెమటలు కక్కేలా చేస్తోందని, వడదెబ్బ ప్రతాపాన్ని చూపిస్తోందని చెప్పారు. దీని నుంచి బయటపడడానికి ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. వీటిలో మనకు వేసవిలో గుర్తుకు వచ్చేవి పుచ్చకాయలు, తాటినుంజలు, కొబ్బరినీళ్లు. ఇవి ఎండాకాలంలో ప్రజలు నీరసపడకుండా తక్షణ ఉపశమనం ఇస్తాయన్నారు. తాటినుంజలను వేసవిలో జనం తినడానికి చాలా ఇష్టప డతారని, వేసవిలో మాత్రమే తాటినుంజలు లభిస్తాయ ని తెలిపారు. వేసవిలో విరివిగా లభించే వీటి వల్ల మేలు కలుగుతుందని, దాహర్తిని తగ్గించి శరీరానికి చల్లదనాన్ని అందిస్తా యని తెలిపారు. ఒక రకంగా చెప్పాలంటే తాటి నుంజలను ఐస్ ఆపిల్ అంటారని, ఈఐస్ ఆపిల్‌లో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని తెలిపారు. ఇందులో ఐరన్, క్యాల్షియం, వంటివి పుష్కలంగా ఉంటాయన్నారు. తాజాగా ఉంటే ఈ తాటినుంజలు జ్యూసీలిచిప్రూ ట్‌లా ఉంటుందని, దీని తాజా లేలేత కొబ్బరిబొండంలా బెస్ట్ కలిగి ఉంటుందని తెలిపారు. కాలిన గాయాలకు, మచ్చలకు, దద్దుర్లు వంటి సమస్యలను నివారించేందుకు తాటినుంజలను తీసుకొని గుజ్జులా చేసి, అందులో కొద్దిగా పాలపొడి కలపాలని, ఆ మిశ్రమాన్ని ముఖానికి పూతలా రాసుకోవాలని చెప్పారు. కాసేపు అయ్యాక కడిగేయాలని, ఇలా తరచూ చేస్తుంటే చర్మం ప్రకాశవంతంగా మారు తుందన్నారు. తాటినుంజల వల్ల అలసట తీరుతుందని, బెస్ట్ హెల్త్ బెనిఫిట్స్ తాటి నుంజలు ఉంటాయని తెలిపారు. తాటినుంజలు తినడం వల్ల పొట్ట సమస్యలను నివా రించడంలో, న్యాచరల్ ట్రీట్‌మెంట్‌గా సహాయ పడు తుందన్నారు. అలసట, వేసవి లో ఇతర సీజన్‌ల కంటే ఈ సీజన్‌లో ప్రజలు ఎక్కువగా అలసటకు గురవుతుం టారని తెలిపారు. శరీరం నుంచి నీటిని కోల్పోవడం వల్ల వచ్చే నీరసం, వచ్చే అలసటను తాటినుంజలు నివా రించి శక్తిని అందిస్తాయని చెప్పారు. జీర్ణ సమస్యలు నివారించడంలో ఎన్స్‌ట్రేల్ థేరపీగా వీటిని ఉపయోగిస్తారని వివరించారు.

## పదవతరగతి పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు ఉన్నాయన్న అనుమానం?

**-కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు - జిల్లా కలెక్టరు, ఎస్పీ**



**నంద్యాల విద్య, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పదవతరగతి పరీక్షల్లో భాగంగా మంగళవారం నంద్యాల జిల్లా యందు హింది పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య సజావుగా నిర్వహించారని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో పరీక్షా కేంద్రాల్లో 23,903 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగ 1306 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టరు డా. కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి, రాష్ట్ర అబ్జర్వర్ ఆర్ఎస్ గంగాభవానీ, జిల్లా విద్యాశాఖాధికారులు పది ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్‌లు, 48 పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేశారు. కొని న పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలెటర్ల వద్ద సెల్‌ఫోన్లు ఉన్నాయన్న ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి అందాయి. దీనిపై జిల్లా కలెక్టరు సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను అదేశించారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సిట్టింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. తెలుగు, హింది పరీక్షల ప్రశ్నాపత్రాలు ఈజీగా రావడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాణ్యం మండలంలో కలెక్టరు, ఎస్పీ, డిఈఓ బలపనూరు పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థులను గమనించారు. అక్కడ ఇన్విజిలెటర్‌ను అడిగి సమస్యను తెలుసుకున్నారు.